# భాగం 1:

# నరావతారానికి పూర్వం

భూమిమీద ఆయన పరిచర్య సంబంధంతో యేసును గూర్చి ఆలోచించడానికి ఉద్దేశం ఉండే అవకాశముంది. గబ్రియేలు దూత యొక్క ప్రకటననుబట్టి ఆ మగ శిశువు సాధారణమైన జన్మకు సంబంధించిన వాడు కాడని మనం గుర్తు చేయబడతాం. దేవుని మెస్సీయా అవతరించాడనే శుభ సందేశం ఆయన జన్మ వెంట వచ్చింది. అది దేవుని స్తుతించి ఘనపరచే సందర్భం. ఆయన జన్మను చుట్టియున్న వివరాలన్నీ మనస్సుకు వస్తున్నాయి.

తమకంటె జ్ఞానియైన ఒకనికి జ్ఞానులు మర్యాదను సమర్పించారు. యూదా మత సంబంధమైన నిపుణులను దేవాలయమందు ప్రశ్నలతో ప్రత్యుత్తరాలతో అబ్బుర పరచిన ఆయన బాల్యదశలోని ఘట్టం ఆయన సహజ జ్ఞానానికి నిదర్శనం. బాల్య దశనుండి పురుషత్వంవరకు జ్ఞానమందును, దేవుని దయయందును మనుష్యుల దయయందును అతని జ్ఞానం వర్ధిల్లుచుండెననే క్లుప్త ప్రతిపాదనలో మనస్సున నాటునట్టు చెప్పబడింది.[1]

యేసు యొక్క జ్ఞానాన్ని గురించి నొక్కి చెప్పేదానిలో దాగియున్న సూచనలను మన మెప్పుడైన ఆలోచించామా? ఆయన వ్యక్తిగత పరిచర్య ఆరంభమందు తన బాప్తిస్మము "నీతియావత్తు ఈలాగు నెరవేర్చుటకు" అని ఆయన చెప్పినదానిలో ఉన్న గూఢమైన అంతరార్థాన్ని మనం పట్టుకున్నామా? సాతాను ఆధీనంలో ఉన్న శోధనలన్నిటిని ఆయన ఎదుర్కొనుటలో ఉన్న సామర్థ్యం, విధానం దేవుని వాక్యాన్ని అప్పటికప్పుడే వినియోగించ గల ఆయన ఆశ్చర్యకరమైన తెలివిని మనం గుర్తించామా? యేసు యొక్క "కొండమీద ప్రసంగ"మందు వ్యక్తపరచబడిన – మానవ శక్తిని అధిగమించిన జ్ఞానంచేత మనం ఆశ్చర్యంతో కట్టుబడ్డామా? అవును! అతని ప్రతి పలుకులోను, కార్యములోను, స్వభావంలోను జ్ఞానము ప్రకాశిస్తుంది.

యేసుచే ప్రదర్శింపబడిన ఈ జ్ఞానము తప్పని సరియైనది. నీరు తడిగా ఉండడం మానుకుంటుందా? వేడిగా ఉండకుండ నిప్పు నిలిచిపోతుందా? దేవుడు జ్ఞాని కాకుండ ఉండగలడా? ఈ ప్రశ్నలకు జవాబు "లేదు!" అని అనుకో. నీరు తడిగా ఉండడం, నిప్పువేడిగా ఉండడం సహజం. అలాగే జ్ఞానంతో ఉండడం కూడా దేవుని సభ్వావమై యుంది. నిత్యత్వమంతటిలోను, కాలంలోను, దేవుడు ఎన్నడూ ఒక అవివేకమైన కార్యము చేసి ఎరుగడు లేక ఒక అవివేకమైన మాట చెప్పి కూడా ఎరుగడు.

దేవత్వంలోని ముగ్గురు వ్యక్తులను గూర్చిన మన పఠనం కొనసాగిస్తుండగా, కుమారుడైన దేవుడగు యేసు – ఈ లోకంలో ఆయన జన్మకు పూర్వం కూడా – తండ్రియొక్క శక్తిని, జ్ఞానాన్ని కూడా ఎలా విశదపరచాడో మనం చూద్దాం.